# ఆదివాసి కుటుంబాలకు పోలీసుల అండ

**- విద్యాతోనే జీవితంలో ఏదైనా సాధ్యం - ఆదివాసీలు ఉన్నత విద్య అభ్యసించి ఉన్నత స్థాయిలో ఉండాలి - మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్**



**బెల్లంపల్లి, జనవరి 10, సూర్య మేజర్ న్యూస్:**

ఆదివాసి కుటుంబాల సంక్షేమమే పోలీసుల లక్ష్యం అంటూ శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి మంచిర్యాల జోన్ మాదారం పోలీస్ స్టేషన్ పరిధిలోణి నర్సాపూర్ (బెజ్జాల) గ్రామంలో తాండూర్ సర్కిల్ పోలీసువారి ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా పోలీస్ మీకోసం కార్యక్రమం నిర్వహించి,ఆదివాసీ గిరిజన కుటుంబాలకు దుప్పట్లు,నిత్య అవసర సరుకుల,వంట సామాగ్రి,చీరలు,దోతులు,లుంగీల పంపిణి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంచిర్యాల డీసీపీ భాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ హాజరైనారు, వారిని ప్రజలు వారి సంప్రదాయ డప్పు వాయిద్యాలతో సంప్రదాయం స్వాగతం పలికారు. మిగితా3లో

ఆదిలాబాద్-మంచిర్యాల
నేటి దినపత్రిక
సూర్య
www.suryaaa.com
♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్
ఆదివారం 12 జనవరి 2025 , పేజీలు 06

# మహనీయుల చరిత్ర భావితరాలకు అందించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**





**ఆసిఫాబాద్ ప్రతినిధి , సూర్య మేజర్ న్యూస్**


మహనీయుల చరిత్రను భావితరాలకు అందించే విధంగా ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒడ్డే ఓబన్న జయంతి వేడుకలలో పాల్గొని వడ్డెర కుల సంఘ నాయకులు, ప్రముఖులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒడ్డే ఓబన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాయలసీమలో రేనాడు ప్రాంతంలో 1816 సంవత్సరం జనవరి 11వ తేదీన జన్మించి, 18వ శతాబ్దంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ప్రధాన అనుచరుడిగా ఆనాడు సంచార జాతులైన వడ్డెరలు, బోయలు, చెంచులు వంటి జాతులకు నాయకత్వం వహిస్తూ నల్లమల ప్రాంతంలో బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ దౌర్జన్యాలను ఎదుర్కొని తన జాతులను కాపాడుకున్న మహనీయుడు అని కొనియాడారు. ఓబన్న దేశంలోని బహుజనులందరికి గర్వకారణమని, ప్రభుత్వం ఓబన్న జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, వడ్డెర కుల సంక్షేమం కొరకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సజీవన్, పి.ఎ.సి.ఎస్. అధ్యక్షుడు అలీబిన్ అహ్మద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు, ఆసిఫాబాద్ మాజీ ఎంపిపి అరిగెల మల్లికార్జున్, వడ్డెర కుల సంఘాల ప్రతినిధులు కనకయ్య, ముద్దంగుల హనుమంతు, కోరాల రాజు, రాపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల జీవన ప్రమాణాలను పెంచేందుకు ఎనలేని కృషిచేసిన హైమన్ డార్ఫ్ ఎలిజిబెత్ దంపతులు

**- ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు గెడం నగేష్**

ఆసిఫాబాద్,11 జనవరి సూర్య మేజర్ న్యూస్

ఆదివాసీల జీవన ప్రమాణాలను అభివృద్ధి చేసేందుకు ఎనలేని కృషి చేసిన హైమన్ డార్ఫ్ ఎలిజిబెత్ దంపతుల సేవలు సదాస్మరణీయమని ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు గెడం నగేష్ అన్నారు. ( మిగితా...2లో )



సంచార జాతుల సంక్షేమం కోసం అలుపెరుగని

# పోరాటం చేసిన మహనీయుడు ఒడ్డే ఓబన్న

**- జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి పురుషోత్తం నాయక్**

**మంచిర్యాల,జనవరి 11, సూర్య మేజర్ న్యూస్ :**

సంచార జాతుల సంక్షేమం కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు ఒడ్డే ఓబన్న అని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి పురుషోత్తం నాయక్ అన్నారు. శనివారం



జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒడ్డే ఓబన్న 218 వ జయంతి కార్యక్రమంలో పాల్గొని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నేరటి రాజేశ్వరి, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాజేశ్వర్, వడ్డెర కుల సంఘాల ప్రతినిధులతో కలిసి ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ మహనీయుల చరిత్రను భావితరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఒడ్డే ఓబన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాయలసీమలో రేనాడు ప్రాంతంలో 1816 సంవత్సరం జనవరి 11వ తేదీన జన్మించి,18వ శతాబ్దంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ప్రధాన అనుచరుడిగా సంచార జాతులకు నాయకత్వం వహించాడని, గెరిల్లా యుద్ధ పద్ధతిలో పోరాడాడని, బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ దౌర్జన్యాలను ఎదుర్కొని తన జాతులను కాపాడుకున్న మహనీయుడు అని కొనియాడారు. ప్రభుత్వం ఓబన్న జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా రేషన్ బియ్యం

# అక్రమ దందా

**- లబ్ధిదారులు కంటే ముందే దుకాణం వద్ద బారులు తీరు తున్న అక్రమార్కులు**





**మంచిర్యాల టౌన్, సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో రేషన్ బియ్యం అక్రమ దందా ఆరు కాయలు,మూడు పువ్వులు గా సాగుతుంది. రేషన్ దుకాణంల వద్ద రేషన్ బియ్యం లబ్ధిదారులు వేచి చూడడం కంటే ఎక్కువగా బియ్యం కొనే అక్రమార్కులే ఎదురుచూస్తున్నారు.పట్టణం లో కాలేజ్ రోడ్ లో గల రేషన్ దుకాణం వద్ద లబ్ధిదారులు రేషన్ బియ్యం తీసుకోవడమే ఆలస్యం వారి వద్ద నుండి బియ్యం కొనడానికి అక్రమార్కులు పోటీ పడుతున్నారు. లబ్ధిదారులు వద్ద నుండి కిలో 15రూపాయలు వరకు కొంటున్నారు. సుమారు రోజుకు 300 నుండి 500 కిలో బియ్యం ఒక రేషన్ దుకాణం వద్ద కొంటుంటే,పట్టణంలోని 30



దుకాణాల వద్ద ఎంత కొంటున్నారో మరి పట్టణ నడి బొడ్డున,పట్టపగలు ఇంత బహిరంగంగా వెయింగ్ మెషిన్ పెట్టి మరి అక్రమ రేషన్ బియ్యం దందా సాగుతున్న అధికారులు స్పందించికపోవడం చాలా ఆశ్చర్యం.

# కలెక్టరేట్ లో ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

**నిర్మల్ జనవరి 11, సూర్య మేజర్ న్యూస్**

కలెక్టరేట్‌లో నీ సమావేశం మందిరంలో వడ్డే ఓబన్న జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలను వేసి అంజలి ఘటించారు.వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సంపంగి ప్రభాకర్ మాట్లాడుతూ, పీడిత వర్గాల హక్కుల కొరకు పోరాడిన గొప్ప వ్యక్తి ఓబన్న అని తెలిపారు. వడ్డెర జాతి వారు ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీనంలో ఉన్నప్పుడు రేనాటి పాలెగాళ్లకు, కంపెనీ పాలెగాళ్లకు చెల్లించే జీతభత్యాలు విషయంలో మొదలైన సంఘర్షణ సాయుధ పోరాటంగా మారుటలో ముఖ్యపాత్ర పోషించారని తెలిపారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయిధ పోరాటానికి వడ్డే ఓబన్న సైన్యాధ్యక్షునిగా వ్యవహరించారన్నారు. ఇటువంటి పోరాట యోధుల జయంతిని అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని తెలిపారు. ఇటువంటి వ్యక్తుల జయంతులను అధికారికంగా నిర్వహించడం ద్వారా నేటి తరాలకు వారి పోరాట గాథల్ని తెలిపిన వారివవుతావున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి శ్రీనివాస్, సహాయ వెనుకబడిన తరగతుల అధికారి సత్యనారాయణ రెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు ఖాలిక్, ఇతర అధికారు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# ఆదివాసీల జీవన ప్రమాణాలను పెంచేందుకు ఎనలేని కృషిచేసిన హైమన్ డార్ఫ్ ఎలిజిబెత్ దంపతులు

**- ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు గెడం నగేష్**




**మొదటి పేజీ తరువాయి...**

శనివారం జిల్లాలోని జైనూరు మండలం మార్లవాయి గ్రామంలో గిరిజన సంక్షేమ శాఖ, మార్లవాయి గిరిజన యువజన సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన హైమన్ డార్ఫ్ ఎలిజిబెత్ దంపతుల 38వ వర్ధంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ-ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్. పి. శ్రీనివాస్ రావు, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు, ఆసిఫాబాద్ అదనపు ఎస్. పి. చిత్తరంజన్ లతో కలిసి హాజరై హైమన్ డార్ఫ్ దంపతుల సమాధుల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించి మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ ఆదివాసీల జీవన ప్రమాణాలను పెంచి వారిని సమాజంలో ఉన్నత స్థాయిలో నిలిపేందుకు హైమన్ డార్ఫ్ ఎలిజిబెత్ దంపతులు చేసిన కృషి మరువలేనిదని అన్నారు. గతంలో 30 సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా తాను పని చేసిన సమయంలో పేసా చట్టం తీసుకురావడంలో సమిష్టిగా పనిచేసి జాతి అభివృద్ధికి సమిష్టిగా కృషి చేశామని తెలిపారు. పార్టీలకు అతీతంగా జాతి అభివృద్ధికి కృషి చేద్దామని అన్నారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత 60 సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలోని గిరిజనుల హక్కులు, జీవన ప్రమాణాలపై మానవ పర్యావరణ శాస్త్రవేత్తలు హైమన్ డార్ఫ్ బెట్టిఎలిజిబెత్ దంపతులు ఆదివాసీలతో మమేకమై వారి సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు అలుపెరగకుండా కృషి చేశారని తెలిపారు. ప్రభుత్వం ఆదివాసీల అభివృద్ధికై అనేక కార్యక్రమాలు చేపడుతుందని, విద్య, వైద్య ప్రమాణాలు పెంపొందించేందుకు చర్యలు చేపట్టడంతో పాటు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మారుమూల గ్రామాలను అనుసంధానం చేస్తూ రహదారుల కల్పన, అటవీ భూముల సమస్యలపై సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని పరిష్కరించే దిశగా కృషి చేస్తుందని తెలిపారు. ఆదివాసీ ప్రాంత యువత ప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగ నియామకాలలో అవకాశాలను అందిపుచ్చుకొని ఉద్యోగాలు సాధించి ఈ ప్రాంత గిరిజనుల అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని తెలిపారు. మార్లవాయి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు.

సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ 1940 సంవత్సరంలో ఈ ప్రాంతానికి వచ్చిన హైమన్ డార్ఫ్ బెట్టి ఎలిజిబెత్ దంపతులు ఆదివాసి తెగల అభివృద్ధి, విద్య, వైద్యం, వ్యవసాయం, భూ సమస్యలు, రహదారుల అనుసంధానం, పాఠశాలల నిర్మాణం ఇతర అనేక అంశాలపై సమగ్ర పరిశోధన చేయడం ద్వారా ఆదివాసీల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన ఏర్పడి ప్రస్తుతం ఆదివాసీల సమగ్రాభవృద్ధికి మార్గదర్శకంగా నిలిచారని అన్నారు. అలాంటి మహనీయులు చరిత్రలో మరువలేని స్మరణీయులుగా ఆదివాసీల గుండెలలో చెరగని ముద్ర వేసుకున్నారని, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ తరపున 5 లక్షల 50 వేల రూపాయల నిధులతో బెట్టి ఎలిజిబెత్ పేరిట గ్రంథాలయాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు.

ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ ఆసిఫాబాద్ ఆదివాసి ప్రాంతాలలో ఎలాంటి సౌకర్యాలు లేని రోజులలో గిరిజన గూడాలలో నివసిస్తూ ఆదివాసీలు ఎదుర్కొంటున్న భూములు, విద్య, వైద్య ఇతర రంగాల సమస్యలపై సమగ్ర విచారణ జరిపి ఆదివాసీల సంక్షేమం పక్షంగా ఆనాటి ప్రభుత్వాలకు నివేదికలు పంపించడం ద్వారా గిరిజనుల సంక్షేమానికి హైమన్ డార్ఫ్ దంపతులు నాంది పలికారని అన్నారు.

ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తుందని, గిరిజన ప్రాంతాలలోని పెర్సా పెన్ దేవాలయాల అభివృద్ధి, గిరిజన ప్రాంతాలలో రాయి సెంటర్ల భవనాల మంజూరు, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థల బలోపేతం, నియోజకవర్గాలకు 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, ఏజెన్సీ ప్రాంతాలలోని గిరిజనులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. హైమన్ డార్ఫ్ దంపతుల వర్ధంతిని పురస్కరించుకొని గత మూడు రోజులుగా నిర్వహించిన వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో, క్రికెట్ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. వివిధ ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి,ఐ.టి.డి.ఏ. ఎ.పి.ఓ. మెస్రం మనోహర్, ఈ.ఈ. తానాజీ, మార్లవాయి మాజీ సర్పంచ్ కనక ప్రతిభ, గిరిజన సంఘాల నాయకులు కొడప రాము, విశ్వనాథ్, మెస్రం దుర్గు పటేల్, రాయి సెంటర్ జిల్లా సర్ మెడి సుదర్శన్, మానవ హక్కుల సంఘం కార్యదర్శి భుజంగరావు, గిరిజన సంఘాల నాయకులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఖాతాలలో 166 కోట్ల 24 లక్షల రూపాయలు జమ

**- జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్**



ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో 319 వరి ధాన్యం కొనుగోలు ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి 166 కోట్ల 24 లక్షల రూపాయల నగదు సంబంధిత రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రతిపాదించిన 326 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటి వరకు 319 కొనుగోలు ,కేంద్రాల ద్వారా 1 లక్షా 18 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఇందులో 41వేల 132 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం ఉందని, సంబంధిత 12 వేల 127 మంది రైతుల ఖాతాలలో166 కోట్ల24 లక్షల రూపాయలుజమచేయడంజరిగిందని తెలిపారు. జిల్లాలో 29 రైస్ మిల్లులకు సి.ఎం.ఆర్.అనుమతులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 314 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు లక్ష్యం పూర్తి చేసి మూసి వేయడం జరిగిందని, జిల్లాల కొనుగోలు ప్రక్రియ దాదాపు 99 శాతం పూర్తయిందని, రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అందించిన సన్న రకం ధాన్యం బోనస్‌తో రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు.

### అత్యవసర సమయంలో
# రక్తదానం చేసిన సందీప్

**భైంసా టౌన్,జనవరి 11,సూర్య మేజర్ న్యూస్**




కుబీర్ మండలం మోల గ్రామానికి చెందిన సరస్వతి అనే పేషంట్‌కు భైంసా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అత్యవసరంగా రక్తం అవసరం అవ్వగా డాక్టర్ కాశీనాథ్ సురేష్ బ్లడ్ డోనర్ వాట్సాప్ గ్రూప్ కు సమాచారం అందించారు. వాట్సాప్ గ్రూప్ ద్వారా స్పందించిన నిమ్మలోల సందీప్ బ్లడ్ బ్యాంక్ కు వచ్చి బి పాజిటివ్ రక్తాన్ని ఇవ్వడం జరిగింది.అత్యవసర సమయంలో రక్తదానం చేసిన సందీప్ ను వైద్యులు,రోగి బంధువులు అభినందించారు.ఈ సందర్భంగా భైంసా బ్లడ్ డోనర్స్ గ్రూప్ అడ్మిన్ సురేష్ మాట్లాడుతూ అత్యవసర సమయంలో రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్న నిమ్మల సందీప్ సేవలు మరువలేనివి అని కొనియాడారు.ప్రతి ఒక్కరు కూడా రక్తదానం చేస్తూ మరొకరి ప్రాణాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

# సూర్య దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**ముధోల్,జనవరి11,సూర్య మేజర్ న్యూస్**




ముధోల్ మండల కేంద్రంలోని దక్షిణముఖి ఆలయం వద్ద నేటి శనివారం దినపత్రిక సూర్య వార్షిక క్యాలెండర్‌ను ముధోల్ సూర్య ప్రతినిధి డాక్టర్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో అధికారులు,అనాధికారులు, రిటైర్డ్ అధికారుల సమక్షంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ ఎప్పటికప్పుడు సమాజంలో నెలకొని ఉన్న సమస్యలను వెలుగెత్తి చూపి ఆ సమస్య పరిష్కారానికై కృషి చేస్తున్న సూర్య దినపత్రిక యాజమాన్యానికి,పాత్రికేయులకు అభినందనలు తెలియజేశారు.

## పారామకృష్ణాపుర్ లోని తవక్కల్ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**రామకృష్ణాపూర్, సూర్య మేజర్ న్యూస్.**



రామకృష్ణాపుర్‌లోని తవక్కల్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను శనివారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలలో భాగంగా పాఠశాల పేరెంట్స్ కు జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలల టీచర్స్ కు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తవక్కల్ విద్యా సంస్థల ఛైర్మన్ అబ్దుల్ అజీజ్, అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మెన్, ఉమ్మడి ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్, నిజామాబాదు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న టీచర్స్ యొక్క సమస్యలు, నిరుద్యోగులైన పట్టభద్రుల సమస్యలు ముందుండి తీరుస్తామని తెలియచేశారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సింగరేణి కార్మికులు ఇన్కమ్ టాక్స్ విషయం లో ఎదుర్కొంటున్న సమస్యలను తీరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రాస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెత్తుల రాజేంద్రపాని, ట్రాస్మా మంచిర్యాల జిల్లా జనరల్ సెక్రటరీ శ్యామ్ సుందర్,ట్రాస్మా మంచిర్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉపేందర్, ట్రాస్మా నాయకులు జుల్ఫికేర్, మమత , రామకృష్ణ , క్యాథనపల్లి మునిసిపల్ చైర్మన్ జంగం కళ, వైస్ ఛైర్మన్ సాగర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాండ్ల సమ్మన్న, పలు వార్డులకు సంబంధించిన కౌన్సిలర్స్ రాజేష్ ప్రేమలత, శివకిరన్, ప్రేమసాగర్ , పార్వతి విజయ, మహిళ నాయకురాళ్లు పుష్ప, కల్పన పాల్గొన్నారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి ముఖ్య అతిథులు బహుమతి ప్రధానం చేశారు.

# గ్రామ పంచాయతీ భవనాల నిధులు దారి మళ్లించడం తగదు

**- దమ్ముంటే రోడ్ల, నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలి**
**- మాజీ సర్పంచుల డిమాండ్.**




**బెల్లంపల్లి,జనవరి11,సూర్య మేజర్ న్యూస్:** బెల్లంపల్లి మండలంలో ఐదు గ్రామ పంచాయతీల్లో కొత్తభవనాల నిర్మాణానికి, స్వశక్తి సంఘాల భావనాల నిర్మాణానికి గత ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దారి మళ్లించిందని పలువురు మాజీ సర్పంచ్ లు ఆరోపించారు. శనివారం రోజున బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అంకుశం, బూదాకుర్ద్, లింగాపూర్, మాజీ సర్పంచులు ఇండ్ల రాజమౌళి. కార్కూరి వెంకటేష్, వేముల కృష్ణమూర్తి బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి కొమ్మెర లక్ష్మణ్ లు మాట్లాడారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ను కొందరు మండల కాంగ్రెస్ నాయకులు తప్పుతోవ పట్టించి ఈ నిధులను గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలకు దారి మళ్లించి ప్రోసీసింగ్ లు తీసుకు రావడం గర్హనీయమన్నారు. గ్రామాల అభివృద్ధి కొరకు పాటుపడుతున్నామని చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ భవనాల కొరకు స్వశక్తి సంఘాల భవనాల నిర్మాణం కొరకు ఎందుకు కృషిచేయడం లేదని వారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గ్రామాల అభివృద్ధి పై ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీల నిర్మాణానికి నిధులు తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు రామగౌని అశోక్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బాకం సుమన్ తదితరులు పాల్గొన్నారు.

---

## ఆదివాసి కుటుంబాలకు
# పోలీసుల అండ

**- మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్**

మొదటిప పేజీ తరువాయి...

ఈ సందర్భంగా డిసీపీ మాట్లాడుతూ ప్రజల కోసమే పోలీసులు ఉన్నారని, ప్రజా శ్రేయస్సే పోలీసుల ధ్యేయం అన్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం ఎన్నో సౌకర్యాలు మెరుగు పద్దాయని తల్లిదండ్రులు అందరూ తమ పిల్లలను చక్కగా చదివించుకుని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లల ఉన్నత చదువుల కోసం ప్రభుత్వ హాస్టల్స్ కలవు అందులో చేర్పించి చదివించాలి. సెలువులలో ఇంటికి వస్తే వారిని సెలవుల అనంతరం మళ్ళీ తిరిగి హాస్టల్ లకు తప్పక పంపించాలి అప్పుడే వారు మంచిగా చదువు కొని ఉద్యోగాలు సాధిస్తారు. ఉన్నత స్థాయిలో ఉంటారు. గిరిజనుల శ్రేయస్సు కోసం పోలీస్ శాఖ ఎల్లవేళలా సంసిద్ధంగా ఉంటుందని తమ పిల్లలు చదువుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరుకుంటుందని, గిరిజనులకు ఎల్లవేళలా క్షేత్రస్థాయి పోలీస్ అధికారులు అందుబాటులో ఉండి వారికి ప్రతి విషయంలో తోడ్పాటును అందిస్తూ వారి ఉన్నతికి కృషిచేయాలని సూచించారు. గిరిజనులను విద్య, వైద్యం వంటి కనీస సౌకర్యాలు కల్పించి వారి ఉన్నతికి తోడ్పడడానికి పోలీస్ శాఖ ఎల్లవేళల సంసిద్ధంగా ఉంటుంది అని తెలిపారు ప్రభుత్వం అందించే వివిధ లబ్ది కార్యక్రమాలను గిరిజనులకు చేర వేయడానికి పోలీస్ శాఖ ప్రభుత్వం అన్ని శాఖల సమన్వయంతో సంసిద్ధంగా ఉందని అన్నారు. గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొన్ని సంఘ విద్రోహ శక్తులు వీరిని ప్రలోభాలకు గురిచేసి వీరిని చెడు మార్గం వైపు నడిచేలా ప్రోత్సహిస్తారు కావున వారి ప్రలోభాలకు లొంగకుండా మంచిని ఎంచుకుని సమాజ శ్రేయస్సుకు పాటు పడాలని సూచించారు. ఎటువంటి కష్టం వచ్చినా ఎల్లవేళలా పోలీస్ శాఖ వారికి అందుబాటులో ఉంటుందని, వారు పోలీసులను సంప్రదించాలని సూచించారు ఎసిపి రవికుమార్ మాట్లాడుతూ ఆదివాసులు అసాంఘిక శక్తులకు దూరముగా ఉండాలని గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు కనిపించిన పోలిసులకు తెలియచేయాలని అభివృద్ధివైపు అదివాసులు దృష్టిసారించాలని మారుమూల గ్రామాలను సందర్శించి ప్రజలకు మరింత చైతన్య పరచాలని తెలిపారు. ముఖ్యంగా ఆదివాసి గిరిజన గ్రామాల్లో పర్యటించాలని స్థానిక సమస్యలను తెలుసుకోని వెంటనే పరిష్కరించే మార్గాన్ని అన్వేషించాలని సూచించారు ప్రజలకు కేవలం శాంతిభద్రతల సమస్య కాకుండా ఇతర సమస్యలున్నా నిర్భయంగా పోలీస్ స్టేషన్ను వచ్చి తమ సమస్యలు వివరించి నట్లయితే వాటి పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తామని ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో సమస్యల పరిష్కారంకు కృషి చేస్తాం అన్నారు. ఈ సందర్భంగా మంచి కార్యక్రమానికి సహకరిస్తున్న రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులను ఘనంగా సన్మానించారు అనంతరం మేము ఉన్నాం మీకోసం అంటూ భరోసా కల్పిస్తూ అందరితో సహపంక్తి భోజనం చేసిన పోలీస్ అధికారులు. ఈ కార్యక్రమంలో తాండూర్ సీఐ కుమార్, మాదారం ఎస్ఐ సౌజన్య, తాండూర్ ఎస్ఐ కిరణ్, ప్రకాష్ సొసైటీ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు అభినవ సంతోష్ కుమార్ సురభి శరత్ కుమార్ బెల్లంపల్లి డివిజన్ సభ్యులు లక్ష్మీనారాయణ మాదారం మాజీ ఎంపీటీసీ సూరం రవీందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు,ప్రజలు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

---

# మందమర్రి శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా సంక్రాంతి పండుగ సంబరాలు

**- తెలుగు ప్రజలు ఆనందోత్సవాలతో జరుపుకునే తెలుగు పండుగ సంక్రాంతి.- ప్రిన్సిపాల్ ఎం.రమేష్.**




**మందమర్రి,జనవరి 10,సూర్య మేజర్ న్యూస్:** మందమర్రి పట్టణ కేంద్రంలో గల శ్రీ చైతన్య పాఠశాలలో సంక్రాంతి పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎం. రమేష్ భోగి మంటలు ప్రారంభించి విద్యార్థులకు,తోటి ఉపాధ్యాయులకు పాఠశాల తల్లిదండ్రులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ప్రిన్సిపాల్,తోటి ఉపాధ్యాయులు చిన్న పిల్లలకు రేగుపండ్లు,పూలను తలపైపోశారు.విద్యార్థినిలు, మహిళలు రంగు రంగులతో ముగ్గులు వేశారు. బాలురులు గాలి పటాలు ఎగరవేసారు. తదుపరి ప్రిన్సిపాల్ ఎం.రమేష్ మాట్లాడుతూ భోగి ,కనుమ,మకర సంక్రాంతి మూడు రోజులు ఘనంగా అందరూ పండుగను జరుపుకుంటారు. సంక్రాంతి పండుగ తెలుగు ప్రజలు మూడు రోజులు జరుపుకునే పండుగ ఒక్కొక్క రోజు ఒక్కొక్క పండుగ చాలా విశిష్టత కలిగి ఉంటుంది పశు వులను, లక్ష్మీ స్వరూపాలుగా భావించి, అందంగా అలంకరించి పూజిస్తారు, ఇలా చేయడంతో సంపద వృద్ధి చెందుతుంది అని నమ్ముతారు. ఎద్దు,కోడిపందాలు ఆడుతూ ధాన్యం,వస్త్రాలు ధానం చేస్తారు. పిండి వంటలు వండుకొని పండుగను జరుపుకుంటారని ప్రిన్సిపాల్ ఎం.రమేష్ విద్యార్థులకు,తోటి ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు.వీరిని శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్లు శ్రీవిద్య,ఏజీఎం అరవింద్ రెడ్డి,కోఆర్డినేటర్ నాగరాజు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ రవి ,సి బ్యాచ్ ఇంచార్జి సంపత్,ప్రైమరీ ఇంచార్జి సునీత, ప్రీ ప్రైమరి ఇంచార్జి తిరుమల , ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

---

## చైనా మంజా విక్రయిస్తే చర్యలు తప్పవు

**- గుడిహత్నూర్ ఎస్సై మహేందర్**




**గుడిహత్నూర్, జనవరి 11 మేజర్ సూర్య న్యూస్** సంక్రాంతి సందర్భంగా పతం గులు ఎగురవేసే వారు చైనా మాంజా విక్రిస్తే ఏ చట్టపరంగా చర్యలు తప్పవని గుడిహత్నూర్ ఎస్సై మహేందర్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైనా మాంజా విక్రయిస్తే పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని కోరారు గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామంలో సంక్రాంతి నేపథ్యంలో పతంగాలు హెచ్చరికలు జారీ చేశారు ప్రభుత్వ నిషేధిత చైనామాంజాను విక్రయించిన కిరాణం షాప్ వారు అమ్మిన వాటితోపాటు పతంగాలు ఎగరవేసిన చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు చైనా మాంజానతో పతంగు ఎగరవే సి వికరించినట్లు తెలిసిన డయల్ 100 కి సమాచారం అందించాలని కోరారు.

## బెల్లంపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ముగ్గుల పోటీలు

**బెల్లంపల్లి, జనవరి 11, సూర్య మేజర్ న్యూస్:**




బెల్లంపల్లి కేంద్రంలో గల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చాలామంది కళాశాలలో చదువుతున్న విద్యార్థినిలు ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. విద్యార్థులు వేసిన ముగ్గులు చూడచక్కగా ఉండి పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ టి.స్వరూప మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇలాంటి పోటీలలో పాల్గొనాలని, చదువు యొక్క ప్రాముఖ్యత మరియు వారి భవిష్యత్తు గురించి మాట్లాడారు. విద్యార్థులకు చాలా మంచి రోజులు ముందున్నాయి కష్టపడి ఇష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ టి.స్వరూప మరియు అధ్యాపకులు సునీత, సరస్వతి, సునీత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## కేతేశ్వర కంకాలమ్మ శివాలయం జాతర కరపత్రాలను విడుదల చేసిన ఎమ్మెల్యే

**జన్నారం, జనవరి 11, సూర్య మేజర్ న్యూస్ :** జన్నారం మండలం పొనకల్ శివారులో గల వీర్లగుట్టపై వెలసిన శ్రీ కేతేశ్వర కంకాలమ్మ జాతరకు సంబంధించిన కరపత్రాలను శనివారం ఉట్నూర్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈనెల 19న కేతేశ్వర జాతరకు తప్పకుండా హాజరు కావాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కు ఆలయ కమిటీ నిర్వాహకులు ఆహ్వానం పలికారు. జాతరకు తప్పకుండా వస్తానని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హామీ ఇచ్చారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులను ఎమ్మెల్యే కోరారు. కరపత్రాలు విడుదల కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు చిలువేరి నర్సయ్య, పర్ల కనకయ్య, సంధ కృష్ణ, పిల్లి రవి, చిలువేరి సుధీర్ కుమార్ లు ఉన్నారు.



## రాఘువేంద్ర కరిమల కళాశాలలో ముగ్గుల పోటీలు

**జన్నారం, జనవరి 11, సూర్య మేజర్ న్యూస్ :** జన్నారం మండల కేంద్రంలో గల రాఘవేంద్ర కరిమల జూనియర్ కళాశాలలో విద్యార్థినిలు ముందస్తు సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న విద్యార్థినిలు అందమైన రంగవల్లులతో అలంకరించారు. ఈ ముగ్గుల పోటీలలో ముస్లిం విద్యార్థినిలు సైతం పాల్గొని ఆకర్షణగా నిలిచారు. ఈ ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థినిలకు ఎర్ర ప్రభాకర్ సతీమణి ఎర్ర ప్రమీల చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర విద్యా సంస్థల డీన్ హేమలత షిండే, కళాశాల ప్రిన్సిపల్ లచ్చన్న, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



### కలమడుగు వివేకానంద పాఠశాలలో ముగ్గుల పోటీలు

ముందస్తు సంక్రాంతి సంబరాలలో భాగంగా శుక్రవారం జన్నారం మండలం కలమడుగు గ్రామ వివేకానంద పాఠశాలలో విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలు అందమైన రంగవల్లులతో అలంకరించారు. సంక్రాంతి పండుగ విశిష్టత తెలుపుతూ వేసిన ముగ్గులకు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి మమత, ద్వితీయ బహుమతి సుజాత, తృతీయ బహుమతులు రచిత, వేదశ్రీలు గెలుచుకున్నారు. వారికి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మోహన్ రెడ్డి చేతులమీదుగా బహుమతులను అందజేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు కవిత, జ్యోత్స్నలు న్యాయమూర్తులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సతీష్ గౌడ్, ఇన్చార్జి తిరుపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక కేలండర్‌ను ఆవిష్కరించిన తాజా మాజీ జెడ్పీటిసి

**జన్నారం, జనవరి 11, సూర్య మేజర్ న్యూస్ :**

సూర్య దినపత్రిక ప్రచురించిన 2025 సంవత్సరానికి గాను ప్రచురించిన క్యాలెండర్‌ను శ్ర రాఘవేంద్ర థియేటర్ ఆవరణలో తాజా మాజీ జెడ్పీటిసి ఎర్ర చంద్రశేఖర్ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎర్ర చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే విధంగా పండుగలకు సంబంధించిన క్యాలెండర్ ను ముద్రించడం సంతోషకరమన్నారు. క్యాలెండర్‌లో అన్ని రకాల పండగలతో పాటు తేదీలు ప్రచురించడం ప్రజలకు ఎంతగానో దోహద ప్రజలను పడుతుందన్నారు. పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తున్న సూర్య దినపత్రిక ముందుకు సాగుతుందన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మున్వర్ అలీ ఖాన్, సూర్య రిపోర్టర్ చిలువేరి సుధీర్ కుమార్, రాజు, రాహుల్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసి యువత
### క్రీడలలో రాణించాలి బలరాం జాదవ్

**బోథ్, జనవరి 11,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలం బాబేర గ్రామంలో నిర్వహిస్తున్నటువంటి కబడ్డీ & వాలీబాల్ క్రీడా పోటీలను ప్రారంభించిన రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్. బలరాం మాట్లాడుతు మన ఆదివాసి గిరిజన గ్రామాలలో క్రీడలను ప్రోత్సహించడం నా బాధ్యతగా భావిస్తాను, యువతీ యువకులు కచ్చితంగా ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని జిల్లా స్థాయిలలో రాష్ట్రస్థాయిలలో రాణించి మిగతా వారికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. అంతకుముందు ఇరు జట్ల మధ్య టాస్ వేసి క్రీడలను ప్రారంభించడం జరిగింది. ముఖ్యంగా కబడ్డీ ఆడే మహిళా జట్లను అభినందిస్తూ ప్రోత్సహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సోనాల మండల రామాలయ కమిటీ అధ్యక్షులు జీవీ రమణ, భాజపా మండల ప్రధాన కార్యదర్శి లాడేవార్ తుకారం, గ్రామ పటేల్ మారుతి, మాజీ సర్పంచ్ విజయలక్ష్మి, ఐటీడీఏ కోఆర్డినేటర్ సుశీల గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదు.

**బెల్లంపల్లి, జనవరి 11, సూర్య మేజర్ న్యూస్:** మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పై కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న విమర్శలు అర్థరహితమని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధికార ప్రతినిధి నూనేటి సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం రోజున బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పట్టణంలోని కన్నాలబస్తి, టేకులబస్తి లలో సింగరేణి క్వార్టర్లకు ఉన్న విద్యుత్ కనెక్షన్లు కట్ చేస్తున్న విషయంపై ప్రజలు, మహిళలు ఆందోళన చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అక్కడికి వెళ్లి వారి పోరాటానికి సంఘీభావం తెలిపారే తప్ప ఎమ్మెల్యే గడ్డం వినోద్ పై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదన్నారు. మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య హయాంలో కూరగాయల మార్కెట్ కాంప్లెక్స్ నిర్మాణం,ఇతర అభివృద్ధిపనులు జరిగాయన్నారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ బెల్లంపల్లిలో మెడికల్, ఇంజనీరింగ్ కళాశాలలు,ఆర్టీసి బస్ డిపో ఏర్పాటు చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. వాస్తవాలు తెలుసుకోకుండా బీఆర్ఎస్ పార్టీ పై, దుర్గం చిన్నయ్య పై విమర్శలు చేయడం మానుకోవాలని లేనియెడల తాము ఊరుకోబోమని ఈ విషయాన్ని కాంగ్రెస్ నాయకులు గమనించాలన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎరుకల సుందర్రావు, ఎస్ డీ వాజిద్,తాళ్ళపల్లి మల్లయ్య, ఆవుల కొమురయ్య, సబ్బని అరుణ్ ,మద్దెల గోపి, ఖలీల్, ఎండీ అలీ, గొడిసెల మహేష్ తదితరులు పాల్గొన్నారు.




## రంగనాథుల కళ్యాణ మహా కళ్యాణ మహోత్సవానికి 30 వేల విరాళం అందజేత

**జన్నారం, జనవరి 11, సూర్య మేజర్ న్యూస్ :** జన్నారం మండలం పొనకల్ పంచాయతీ పరిధిలో గల వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ గోదాదేవి రంగనాథుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి రాఘవేంద్ర ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులకు రాఘవేంద్ర వ్యాపార సంస్థల చైర్మన్ జన్నారం మండల తాజా మాజీ జెడ్పీటిసి ఎర్ర చంద్రశేఖర్ గుప్తా 30 వేల నగదును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎర్ర చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి, మహోత్సవ కార్యక్రమాలకు తాను ఎప్పటికీ ఆర్థిక సహాయం అందజేస్తానని అన్నారు. ప్రజాసేవ చేయడమే తన ధ్యేయమని దీంతో జన్మనిచ్చిన తల్లిదండ్రులకు ఎంతో రుణపడి ఉంటాను అన్నారు. ఇలాంటి సహాయం చేయడం తల్లిదండ్రులు నేర్పిన గుణపాఠం అన్నారు.



## ఈనెల 12న స్లేట్ హైస్కూల్ ఆవరణలో ముగ్గుల పోటీలు

**జన్నారం, జనవరి 11, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం పొనకల్ లో సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ నెల 12వ తేదీన స్లేట్ హైస్కూల్ ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని పొనకల్ తాజా మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ తెలిపారు. ఈ ముగ్గుల పోటీలలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి వెంటనే బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు.



## ఎమ్మెల్యే కప్ క్రికెట్ పోటీలను ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**బోథ్, జనవరి 11,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలంలోని పొచ్చర గ్రామంలో హనుమాన్ రెడ్డి యూత్ ఆధ్వర్యంలో ఫ్రాంచైజీ క్రికెట్ టౌర్నమెంట్ సీజన్ వన్‌ను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ సహకారంతో నిర్వహిస్తున్నారు. ఈ ఎమ్మెల్యే కప్ క్రికెట్ టౌర్నమెంట్‌ను ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయి స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా యువకులను పరిచయం చేసుకుని టాస్ వేసి టౌర్నమెంట్‌ను ప్రారంభించారు. అనంతరం యువకులతో కలిసి కాసేపు క్రికెట్ ఆడారు.ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ తమకు సహకరిస్తూ మొదటి బహుమతిగా 25,001/- రెండవ బహుమతిగా రూ. 15,001/- సొంత డబ్బులు అందజేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాధవ్‌కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాధవ్‌కి యువకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువకులు ఉత్సాహంతో క్రీడల్లో పాల్గొనాలని క్రీడలతో ఆరోగ్యం కూడా బాగుంటుందని యువకులకు ఎలాంటి అవసరం ఉన్న ఆపద ఉన్న అన్న అనుకోని తన దగ్గరకు రావొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ ఎంపిపిలు తుల శ్రీనివాస్, రాథోడ్ సజన్, జాధవ్ గణేష్, శ్రీధర్ రెడ్డి, దివాకర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, ప్రశాంత్, స్వామి, రాజు, రమణ, సీతయ్య, చింటూ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీవచ సేవా సంస్థ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు



**మందమర్రి,సూర్య మేజర్ న్యూస్.**
సంక్రాంతి వేడుకల్లో భాగంగా శ్రీవచ సేవా సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు అట్టహాసంగా నిర్వహించారు. ముందస్తు సంక్రాంతి వేడుకలను శనివారం పట్టణంలోని స్థానిక లిటిల్ ఫ్లవర్ పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ సీఐ మహేందర్ రెడ్డి, ఎస్సై రాజశేఖర్‌లు పాల్గొనగా, న్యాయ నిర్ణేతలుగా సీఐ సతీమణి రజిని,ఎస్సై సతీమణి హారిక ప్రియ, అలాగే ప్రభుత్వ ఉపాధ్యాయురాలు కే యశోద లక్ష్మి వ్యవహరించారు.పట్టణంలోని మహిళలు ఉత్సాహంగా పాల్గొని వారి ప్రతిభను ప్రదర్శించి చూడ ముచ్చటగా వేసిన రంగు రంగుల ముగ్గులు అలరించాయి. అనంతరం ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు సీఐ,ఎస్సై, నిర్వాహకులు బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతిగా పట్టుచీర, ద్వితీయ బహుమతి ఫ్యాన్సీ చీర, తృతీయ బహుమతిగా కోటా చీరలను స్థానిక మార్కెట్‌లోని రాజయోగి షాపింగ్ మాల్ వ్యాపారి రాజు అందించగా, కన్సోలేషన్ 5 బహుమతులను స్థానిక పెట్రోల్ పంప్ యజమాని రమేష్ కే రమేష్, పార్టిసిపేట్ గిఫ్టులను జీ మార్ట్ సూపర్ స్టోర్ యజమాని గంప ఆంజనేయులు బ్రదర్స్ అందించారు. అనంతరం పాఠశాల ఆవరణంలో భోగిమంటలు వేసి నాట్యములు చేస్తూ సంక్రాంతి వేడుకలను ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మహేందర్ రెడ్డి, ఎస్సై రాజశేఖర్‌లు మాట్లాడుతూ మహిళను గౌరవించాలని, వారు అన్ని రంగాల్లో రాణించే సామర్థ్యం గలవారని, పురుషులతో పాటు వారు కూడా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. మహిళలు, యువతులను వేధింపులకు గురి చేస్తే వెంటనే పోలీసులకు పిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవచ సేవా సంస్థ అధ్యక్షులు ఉప్పలంచి చంద్రకాంత్,దాసరి శ్రీకాంత్,మాచర్ల వెంకటస్వామి, పట్టణ కాంగ్రెస్ నాయకులు రాచర్ల గణేష్,మాయ రమేష్, కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# వృద్ధ కళాకారులకు సన్మానం, దుప్పట్ల పంపిణీ

**కడెం,జనవరి 11, సూర్య మేజర్ న్యూస్ :**
మాజీ ఐఏయస్ అధికారి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక సలహాదారుడు, దేవాదాయ శాఖ కమిషనర్‌గా, తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా భాధ్యతలు నిర్వహించిన కేవీ



రమణాచారి వృద్ధ కళాకారులపై తన ఔదార్యం చాటుకున్నారు. కడెం మండలంలోని మాసాయి పేట్ గ్రామానికి చెందిన కవి, గాయకుడు గుగ్లావత్ గంగారాం సమాచారంతో మాసాయి పేట్ గ్రామానికి చెందిన సీనియర్ కళాకారులైన ముంజ నారాయణ గౌడ్ , బుర్ర రామ గౌడ్, నాగిల్లా హన్మంతు, గడ్డం ఎల్లయ్యలకు కేవీ రమణచారి ఆదేశాల మేరకు శనివారం మాసాయి పేట్ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా సన్మానించి, దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విడిసి అధ్యక్షులు హైమద్, ఉపాధ్యాయులు కూచనపల్లి శ్రీనివాస్, గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర రమేష్ గౌడ్, గూగ్లావత్ గంగారాం, ఆర్మీ జవాన్ మార్కపు రాకేష్, గ్రామస్తులు కొడిమాల బుచ్చి నర్సయ్య, లక్ష్మి నర్సయ్య, తదితులున్నారు.

# మాల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**జన్నారం, జనవరి 11, సూర్య మేజర్ న్యూస్ :**
జన్నారం మండలం మాల కుల సంఘం కార్యవర్గాన్ని శనివారం సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా



దాముఖ కరుణాకర్, ప్రధాన కార్యదర్శిగా కండ్లె శ్రవణ్ కుమార్, కోశాధికారిగా కోడి ఇసాక్, ఉపాధ్యక్షులుగా బొట్ల సంజీవ్, గద్దల పవన్, సౌడం ప్రభాకర్, నెమలికొండ గోపి, కార్యదర్శులుగా భోజనపు సురేందర్, గూడెపు భూమన్న స్వామి, కుంభాల రాజన్న, కార్యవర్గ సభ్యులుగా దాసర్ల రాజన్న, తోకల ఎల్లయ్య, మంత్రి రాజు, కండ్లే సతీష్, సలహాదారులుగా అక్కవత్తుల దేవయ్య, సిటిమల భరత్ కుమార్, పాత బాలరాజు, మేకల మాణిక్యం, జక్కుల సురేష్, అలుగునూరి పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవో గృహ నిర్మాణ సంఘం కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

**మంచిర్యాల టౌన్,సూర్య మేజర్ న్యూస్ :**
మంచిర్యాల జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్లో తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహ నిర్మాణ సంస్థ జిల్లా కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అయినట్టు ఎన్నికల అధికారి ఎం శ్యామ్ సుందర్ రెడ్డి ప్రకటించారు.అధ్యక్షులుగా గడియారం శ్రీహరి,కార్యదర్శి మహమ్మద్ హాబీబ్ హుస్సేన్,ఉపాధ్యక్షులు మొండయ్య, సంయుక్త కార్యదర్శి భూముల రామ్మోహన్, కోశాధికారి డి రాజమౌళి,కార్యవర్గ సభ్యులుగా నాగుల గోపాల్,బి. కళావతి, .వి.ఆర్.డి.ప్రసాదరావు,సయ్యద్ ఇంతియాజ్ అహ్మద్,తెలిపారు.లీగల్ అడ్వైజర్స్ పుప్పాల హనుమంతరావు,సంగర్స్ సంతోష్,ఎస్ రమేష్, పి తిరుపతి రెడ్డి, సలహాదారులుగా శ్రీపతి బాపు రావు, పొన్న మల్లయ్య ,ఎల్ గోవింద్ రెడ్డి,బి.లలిత,ఏ సునీత, సి హెచ్ మధుసూదన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు అధికారి ఎం శ్యాంసుందర్ రెడ్డి ప్రకటించారు.



# పురుగుల మందు తాగి మహిళ మృతి

**పెంబి, జనవరి 11,సూర్య మేజర్ న్యూస్:**
పురుగుల మందు తాగి ఓ మహిళ ఆత్మ హత్య చేసుకొని మరణించిన ఘటన పెంబి మండలంలోని మందపెల్లి గ్రామంలో జరిగింది. పెంబి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మందపెల్లి గ్రామానికి చెందిన తలారి దేవక్క (54) తన భర్త తాగుడుకు బానిసై తరచు తనను డబ్బులు అడిగేవాడని, తాగుడు మానేయమని ఎంత చెప్పిన వినకపవడంతో మనస్తాపనికి గురైన దేవక్క ఈ నెల 5 వ తారీకున గుర్తు తెలియని పురుగుల మందు తాగి ఆపస్మారక స్థితిలో పడి పోయి ఉండగా గమనించిన ఆమె కొడుకు నిర్మల్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. ఆరోగ్యం మెరుగుపడిందని ఇంటికి తీసుకోచ్చే క్రమంలో శనివారం రాత్రి మరణించినట్లు తెలిపారు. మృతురాలు కొడుకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెంబి ఎస్ఎహ్ఓ హన్మాండ్లు తెలిపారు.

# ఇండియన్ ఐకాన్ పురస్కారాన్ని అందుకున్న చక్రపాణి నరసింహ మూర్తి

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**
స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని తెలుగు వెలుగు సాహితీ వేదిక , వివిధ సేవా రంగాలలో కృషి చేసిన వారికి ఇండియన్ ఐకాన్ పురస్కారాలను అందజేశారు. ఇందులో భాగంగా ఖానాపూర్ పట్టణానికి చెందిన డా.శ్రీమాన్ చక్రపాణి నరసింహమూర్తికి జ్యోతిష్య,సాహిత్యా రంగంలో విశిష్ట చేసినందుకు గాను 2025 సంవత్సరంలో స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కారం లభించింది . ఈ మేరకు వారు హైదారాబాద్‌లోని త్యాగరాయ గాన సభలో పురస్కారాన్ని అందుకున్నారు. చక్రపాణి నరసింహ మూర్తి ఉన్నత విద్యను అభ్యసించిన వైదిక వృత్తిలో ఉంటూనే, సాహిత్యంలో వచన పద్య రచనలు మరియు జ్యోతిష్య శాస్త్రం లోని అనేక విషయాలను తెలియజేసినందుకు గాను పురస్కారాన్ని అందజేశారు. ఈ పురస్కారం రావడంతో ఖానాపూర్ పట్టణ ప్రజలు, ఆత్మీయులు సంతోషాదాయకంగా ఉందని అన్నారు.



### అక్షర హైస్కూల్ క్యాంపస్‌లో
## అంగరంగ వైభవంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

**నిర్మల్ ప్రతినిధి ,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా లక్ష్మణచందా మండలం కనకాపూర్ అక్షర హైస్కూల్ క్యాంపస్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. చిన్నారులు చేసిన హరిదాసు కీర్తనలు అందరిని ఆకర్షించాయి.గంగిరెద్దుల ఆటపాటలతో ప్రత్యేక పండుగ శోభను సంతరించుకుంది. తెలుగుదనం ఉట్టిపడేలా పెద్ద ఎత్తున మహిళ ఉపాధ్యాయులు,పిల్లల తల్లిదండ్రులు ముగ్గుల పోటీలో ఉత్సాహంగా పాల్గొన్నారు.చిన్నారులు చేసిన పిండి వంటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.చిన్నారుల పతంగుల ఆటలు,కేరింతలతో కన్నుల పండువగా జరిగింది.ఈ కార్యక్రమంలో అక్షర విద్యాసంస్థల డైరెక్టర్ నరేష్ రెడ్డి,రాజారెడ్డి,ప్రిన్సిపల్ సునంద, ప్రత్యేక ఇన్చార్జ్ రాము, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.




## ఘనంగా హైమాండార్ఫ్ దంపతుల వర్ధంతి వేడుకలు

**బెజ్జూర్,సూర్య మేజర్ న్యూస్:**



బెజ్జూర్ మండల కేంద్రంలో శనివారం ఆదివాసి నాయకులు ప్రొ.హైమాండర్ఫ్ బెట్టి ఎలిజబెత్ దంపతుల 38వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆదివాసుల అభ్యున్నతికి వారు చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి మండల గౌరవ అధ్యక్షుడు సకారం,కొలవార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆత్రం బక్కయ్య,ఆదివాసి ఉపాధ్యాయ అసోసియేషన్ మండల అధ్యక్షుడు రాజారాం,కొలవార్ సంఘం నాయకులు మల్లేష్,రమేష్,వెంకటేష్,సతీష్,గణపతి,మధునయ్య పాల్గొన్నారు.



## జిల్లా బీజేపీ కౌన్సిల్ మెంబర్‌గా పండిత్ జాదవ్ నియామకం

**కుబీర్,జనవరి 11,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా బీజేపీ కౌన్సిల్ మెంబర్‌గా కుబీర్ మండలానికి చెందిన పండిత్ జాదవ్ ఎన్నికయ్యాడు.ఇటీవల బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిల్ మెంబర్ ఎన్నికలు నిర్వహించారు.గురువారం రాష్ట్ర బీజేపీ ఎన్నికల అధికారి యెండల లక్ష్మీనారాయణ ఫలితాలు విడుదల చేశారు.ఈ సందర్భంగా జాదవ్ పండిత్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలుపుకొని జిల్లాలో పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు.

### గర్భిణీ స్త్రీకి రక్తదానం చేసి
## మానవత్వం చాటుకున్న రాము

**భైంసా టౌన్,జనవరి 11,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని సాక్షి మెటర్నిటీ ఆసుపత్రిలో రాధ అనే పేషెంట్‌కు డెలివరీ కేసు నిమిత్తం రక్తం అవసరమవ్వగా ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ పద్మావతి మేడమ్ పిలుపుమేరకు సమాచారం తెలుసుకున్న ఆదిత్య హాస్పిటల్ వైద్య సిబ్బంది రాము జీవన్ దాన్ రక్తనిధి కేంద్రానికి వచ్చి ఓ నెగిటివ్ రక్తాన్ని ఇచ్చి గర్భిణి స్త్రీని కాపాడడం జరిగింది.ఇప్పటివరకు 9సార్లు రక్తదానం చేసిన రామును వైద్య సిబ్బంది,బ్లడ్ బ్యాంక్ సిబ్బంది,రోగి బంధువులు అభినందించారు.ఈ సందర్భంగా భైంసా బ్లడ్ డోనర్స్ గ్రూప్ అడ్మిన్ సురేష్ మాట్లాడుతూ 100లో ఒకరికి ఉండే ఓ నెగిటివ్ రక్తాన్ని దానం చేసిన రాముకు ధన్యవాదాలు తెలియజేస్తూ, ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

### శిశుమందిర్ పాఠశాలలో మాస వర్గ శిక్ష

**భైంసా టౌన్,జనవరి 11,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ సుభద్ర వాటిక పులే నగర్ పాఠశాలలో ఆచార్యుల మాస వర్గ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భైంసా,ముధోల్,కుబీర్,తానూర్, కామోల్,భో శిశు మందిర్ పాఠశాలల ప్రధానాచార్యులు, ఆచార్యులు దాదాపు 120 మంది పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలలో సంక్రాంతి వేడుకలు

**సోన్,జనవరి 11,సూర్య మేజర్ న్యూస్**

సోన్ మండలం సిద్దులకుంట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి పండుగ సందర్భంగా బాలికలకు ముగ్గుల పోటీలు,బాలురకు పతంగుల ఎగురవేత పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర రావు, ఉపాధ్యాయులుదశరథ్,టి. నరేందర్,భూమారెడ్డి,నరేందర్, ముర్తుజా ఖాన్,విద్యార్థులు పాల్గొన్నారు.

### నిర్మల్ పట్టణంలో
## ట్రాఫిక్ నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

**నిర్మల్ జనవరి 11, సూర్య మేజర్ న్యూస్**



ప్రజలకు ఇబ్బంది కలగకుండా రోడ్డు పక్కన ఉండే చిరు వ్యాపారులు పోలీసుల సూచనలు తప్పక పాటించాలని జిల్లా ఎస్పీ అన్నారు.జిల్లా కేంద్రంలో ఎస్పి డా.జి.జానకి షర్మిల శనివారం స్వయంగా రాజేష్ మీన, ఏ.ఎస్పీ నిర్మల్ , పట్టణ పోలీస్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్‌లతో కలిసి పట్టణంలో ఎక్కువగా రద్దీగా ఉన్న కూడళ్ళ వద్ద కలియ తిరిగి వ్యాపారులతో మాట్లాడి సిబ్బందికి తగు సూచనలు చేశారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సమస్యను అధిక మించటానికి తగు చర్యలు చేపడతామని అన్నారు. బస్టాండ్, అంబేద్కర్ సర్కిల్, మయూర్ హెూటల్ పక్కన మార్కెట్ ఏరియాలో గల ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.రద్దీగా ఉండే ప్రాంతాల్లో రోడ్డుకి ఇరువైపులా ఉండే తోపుడు బండ్లు ,చిరు వ్యాపారులు రోడ్ల పైకి రావటం వల్ల ట్రాఫిక్ పెరుగుతుంది, దాని వల్ల ప్రజలకి ఇబ్బంది కలుగుతుంది.ఈ చిరు వ్యాపారులతో ఒక మీటింగ్ ఏర్పాటు చేసి ఒక నెల వ్యవధిలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చేస్తామన్నారు.రోడ్లకు పక్కన గల బండ్లు రోడ్ల మీదకు రాకుండా, ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. బస్టాండ్ వద్ద ఆటోలు ఆపకుండా చూడాలన్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ లకు ఎదురుగా ఉన్న దుకాణాలను తొలగించేందుకు యజమానులతో మాట్లాడి తగు తక్షణ చర్యలు చేపట్టాలని ఏ.ఎస్పీకి సూచించారు.ట్రాఫిక్ అంతరాయం కలిగే ప్రాంతాలను గుర్తించి నియంత్రణ మార్గాలు అన్వేషించాలని సూచించారు. బస్టాండ్ వద్ద ఓ మహిళ ఆటో డ్రైవర్ కంటపడింది ఆమెను ఎస్పి అక్కున చేర్చుకుని, ఆప్యాయంగా పలకరించి, ట్రాఫిక్ ఇబ్బందుల గూర్చి కనుక్కున్నారు.ఎస్పీ వెంట ఏఎస్పి రాజేష్ మీనా, ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, ప్రవీణ్ కుమార్, ప్రవీణ్ కుమార్, ఎస్సై అశోక్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## వాసవి క్లబ్ 107 జిల్లా సంయుక్త కార్యదర్శిగా సిర్వ శ్రీకాంత్

**బెల్లంపల్లి, జనవరి 11, సూర్య మేజర్ న్యూస్:**



తాండూర్ వాసవి క్లబ్ సభ్యుడు సిర్వ శ్రీకాంత్‌కు వి 107 ఎ జిల్లా క్లబ్‌లో సంయుక్త కార్యదర్శిగా చోటు కల్పించామని జిల్లా గవర్నర్ వాసవియన్ ఇల్లందుల కిషోర్ తెలియజేశారు. ఈ సందర్భంగా సిర్వ శ్రీకాంత్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు జిల్లా క్లబ్‌లో అవకాశం కల్పించిన గవర్నర్ ఇల్లందుల కిషోర్, జిల్లా కార్పొరేట్ వైస్ చైర్మన్ గోల్డెన్ స్టార్ కేశెట్టి సంతోష్ కుమార్, జిల్లా కోశాధికారి బోనగిరి వేణుగోపాల్ కు కృతజ్ఞతలు తెలిపుతు నా వంతుగా నేను పూర్తిస్థాయిలో సేవలు అందిస్తానని తెలిపారు.

### శంకర్ కంటి ఆసుపత్రి
## సేవలు అభినందనీయం
### -మంచిర్యాల డీసీపీ భాస్కర్.

**మంచిర్యాల టౌన్,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా నెన్నెల గ్రామంలో శంకర్ నేత్రలయ హాస్పిటల్ డాక్టర్ అభిషేకె ఆధ్వర్యంలో 60 మందికి ఉచితంగా కంటి శాస్త్ర చికిత్స చేసినందుకు గాను మంచిర్యాల డీసీపీ శాలవా తో సన్మానం చేసి,డాక్టర్ అభిషేక్ సేవలు కొనియాడారు.డీసీపీ భాస్కర్ మాట్లాడుతూ శంకర్ కంటి ఆసుపత్రి సేవలు చాలా ప్రశంసనియమని, వారి సేవలు మును ముందు కొనసాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు,పోలీస్ సిబంద్ది తదితరులు పాలుగోన్నారు.



### మహమూద్ ఖాన్
## అంత్యక్రియల్లో పాల్గొన్న
### బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్,కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్,ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి

**ఇచ్చోడ జనవరి 11 సూర్య మేజర్ న్యూస్...**

మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సీనియర్ నాయకులు మహమూద్ ఖాన్ అంతిమ యాత్ర లో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి . ఆయన వెంట గోపుల శివ కుమార్ వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

